# చంద్రబాబుతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం..!

– టీడీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ



**దేవనకొండ, జూలై27, ప్రభాతవార్త :** రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి సీఎం చంద్రబాబునాయుడితోనే సాధ్యమని టీడీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి, ఆలూరు మాజీ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం శివప్రసాద్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని తెర్నెకల్ గ్రామంలో వారు పర్యటించారు. గ్రామ టీడీపీ నాయులు చిన్నవెంకప్ప, కోలంట్ల తిమ్మప్ప వారికి ఘన స్వాగతం పలికి పూలమాలలు వేసి దుశ్శాలువాలతో సన్మానించారు. ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెర్నెకల్ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేసిందన్నారు. అలాగే ఆగస్టు నెలలో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగించిందన్నారు. వైసీపీ నాయకులు గ్రామాల్లో దౌర్జన్యాలకు పాల్పడితే వారి తోకలు కట్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, మండల టీడీపీ కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మండల టీడీపీ నాయకులు ఉచ్చీరప్ప, రామారావునాయుడు, మల్లికార్జునగౌడ్, రాజశేఖర్‌గౌడ్, మల్లేపల్లి రంగడు, నాగరాజుగౌడ్, టీడీపీ నాయకులు రాజు, తిమ్మప్ప, భాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కష్టమర్లే బ్యాంకుకు దేవుళ్లు..

– లాభాల బాటలో ప్రియదర్శిని బ్యాంకు – చైర్మన్ బి.చంద్రశేఖర్‌రెడ్డి

**ఆదోనిలీగల్, జూలై27, ప్రభాతవార్త :**





కష్టమర్లే బ్యాంకుకు దేవుళ్లు అని, ప్రియదర్శిని కో ఆపరేటివ్ బ్యాంకు లాభాలబాటలో కొనసాగుతోందని బ్యాంకు చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ బి.చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బ్యాంకు 28వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని స్థానిక బ్యాంకు కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ బి.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులు, డైరెక్టర్ల సహకారంతో బ్యాంకు అభివృద్ధిలో ముందుకెళ్తోందన్నారు. వార్షిక నివేదికను అందరి ముందు ఆయన చదివి వినిపించారు. 31-03-2025 సంవత్సరానికిగానూ మూలధనం రూ.1.78 కోట్లు, డిపాజిట్లు రూ.56.20 కోట్లు, అడ్వాన్సులు (రుణాలు) రూ.33.17 కోట్లు, నికర లాభం రూ.76.12 లక్షలు, నికర ఎన్‌పీఏ జీరోగా ఉందన్నారు. ఈ సంవత్సరం డివిడెండ్‌ను 9 శాతం వాటా మూలధనంపై చెల్లించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. డైరెక్టర్లు, సిబ్బంది, ఖాతాదారుల సమన్వయంతో బ్యాంకు దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, వైస్ చైర్మన్ లక్ష్మణరావు, డైరెక్టర్లు జి.పి.దర్శన్‌లాల్, దీపక్, దశరథరామిరెడ్డి, సీఈఓ సురేష్ పాల్గొన్నారు.

## బీవీ మోహన్‌రెడ్డి సేవలు మరువలేనివి

**గోనెగండ్ల, జూలై 27, ప్రభాతవార్త :**



దివంగత నేత మాజీ బీవీ మోహన్‌రెడ్డి సేవలు ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు ఎన్నటికి మరువలేనివని మండల టీడీపీ నాయకులు అన్నారు.ఆదివారం మాజీ మం త్రి బీవీ మోహన్‌రెడ్డి 13వ వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు బీవీ ఎమ్మిగనూరు కు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎమ్మిగనూరులో మాచాని సోమప్ప తరువాత అంత పేరు సంపాధించిన వ్యక్తి ఒక్క బీవీ మోహన్‌రెడ్డినే నని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు నూర అహ్మద్, బేతాళ బడేసా,పట్టణ అధ్యక్షుడు మహల్ రహంతుల్లా, అక్బర్‌వలి, భారతం రహంతుల్లా, కొత్తింటి ఫకృద్దీన్, రాంపురం రఫిక్, మిన్నల్లా, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

– సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నూర్‌బాషా సంఘం నాయకులు

**దేవనకొండ, జూలై27, ప్రభాతవార్త;**



రాష్ట్ర మంత్రివర్గంలో దూదేకుల నూర్‌బాషా సంఘానికి కార్పొరేషన్ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం పట్ల నూర్‌బాషా సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలకన్న, జిల్లా ఉపాధ్యక్షులు బట్టల సత్తార్, మండల నాయకులు నూర్‌అహ్మద్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మంది దూదేకుల నూర్‌బాషా కులస్థులు ఉన్నారని, నూర్‌బాషా కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు కేటాయిస్తామని ప్రభుత్వం చెప్పిందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల టీడీపీ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూర్‌బాషా సంఘం నాయకులు రాజాసాహెబ్, యాహియాఖాన్, మస్తాన్, మోదీన్, చాంద్‌బాషా, బడేసాబ్, బాషా తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన పోలీస్ సిబ్బందిని సత్కరించిన సిఐ దస్తగిరి బాబు

**రుద్రవరం, జూలై 27, ప్రభాతవార్త ః**



మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో గత కొన్నిసంవత ్సరాల నుంచి విధులు నిర్వహిసు ్తన ్న పోలీస్‌సిబ ్బంది రాజగోపాల్, వెంకటేశ్వర్లు, ఉశేనయ్యలను ఆదివారం శిరివెళ్ళ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దస్తగిరి బాబు వీరిని శాలువతో సన్మానించి ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈకార్యక్రమంలో ఏఎస్‌ఐలు రాంభూపాల్‌రెడ్డి, బాలన్న, పోలీసులు మద్దిలేటిరెడ్డి, వీరాంజనేయులు, ఓబులేసు, రాజశేఖర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.


# కరాటే చాంఫియన్‌షిప్ పోటీల్లో కేజిఆర్ కళాశాల విద్యార్థినికి గోల్డ్‌మెడల్

**బనగానపల్లె, జూలై 27, ప్రభాతవార్త ః**



బనగానపల్లె పట్టణంలోని కేజిఆర్ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత ్సరం చదువుతున్న చాందిని అనే విద్యార్థిని జూలై 20న కడపలో నిర్వహించబడిన దక్షిణభారత కరాటే ఛాంపియన్‌షిఫ్ పోటీల 45 కేజిల విభాగంలో ప్రథమస్థానంలో నిలిచి గోల్డ్‌మెడల్ సాధించింది. ఈసందర ్భంగా విద్యార్థినిని అభినందించారు. ఈకార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా ఏపీ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు శిహాన్ డాక్టర్ కోలా ప్రతాప్‌కుమార్ మరియు ఉపాధ్యక్షులు కోచి ఆనంద్‌బాలు హాజరయి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ఈ ఛాంపియన్‌షిప్ కడప జిల్లా సంఘం అధ్యక్షులు విజయ్‌కుమార్ విజయవంతంగా నిర్వహించారు. ఈపోటీల్లో బనగానపల్లె జన్‌స్పోర్ట్స్ మరియు అర్ట్స్ అకాడమి విద్యార్థులు విశేషంగా పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గ్రాండ్ ఛాంపియన్‌షిప్ గెలుచుకోవడం గర్వకారణమన్నారు. కేజిఆర్ డిగ్రీ కళాశాలలో ప్రథమసంవత ్సరం చదువుతున్న విద్యార్థిని చాందిని 45వ కేజిల విభాగంలో స్వర్ణ పతకం సాధించడం మన బనగానపల్లెకు గర్వకారణం. ఆమె ప్రదర్శన అందరికి ఆదర్శంగా నిలిచిందన్నారు. విద్యార్థిని విజయం సాధించేందుకు కేజిఆర్ కళాశాల కరసా ్పండెంట్ కె రామచంద్రారెడ్డి, విద్యార్థులు మరియు కోచ్‌లకు శక్తివంతమైన ప్రొత్సా హం అందించారని వారు తెలిపారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ టివిఎస్ మూర్తి విద్యార్థుల అభ్యాసానికి పోటీ తదితర విషయాల్లో తోడ్పాటు అందించి విద్యారు లను ధైర్యంగా నడిపారని తెలిపారు. ఈగౌరవాన్ని అందుకునేలా శ్రమించిన కళాశాల కోచ్‌లకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో విదా ్యర్థిని విద్యార్థులు అధ్యాపకులు, కేజిఆర్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోమవారమే నాగులచవితి



**రుద్రవరం, జూలై 27, ప్రభాతవార్త ః**

సోమవారమే అనగా 28న నాగులచవితి జరుపుకోవాలని శ్రీవాసాపురం వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపీశర్మ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ శ్రావణమాసంలో వచ్చే శుద్ధ చవితి రోజున నాగులచవితి పండుగను, అలాగే మంగళవారం గరుడ పంచమిని జరుపుకోవాలన్నారు. ఈపండుగ సందర్భంగా పుట్టలలో పాలుపోయడం, నైవేద్యం పెట్టడం తర తరాలుగా వస్తున్న ఆనవాయితీ కాబట్టి నాగేంద్రస్వామికి పూజలు చేయడం వల్ల సకల అరిష్టాలు, దోషాలు తొలగిపోయి సుఖశాంతులతో ఉంటారన్నారు. పాడిపంటలు సకల సంపదలతో ఉండాలని కోరుకుంటూ భక్తులు పూజలు చేస్తారన్నారు. మండలంలోని ప్రజలందరు ఈ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ సీఎం స్టిక్కర్ తొలగింపు

– వార్తా కథనానికి స్పందన.. : వార్తా ప్రభావం

**మద్దికెర, జూలై27, ప్రభాతవార్త :**



మండలకేంద్రమైన మద్దికెరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వం మారినా మార్చని మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి స్టిక్కర్ అనే వార్తా కథనం ఈనెల 26వ తేదీన వార్తా దినపత్రికలో ప్రచురితమయ్యింది. దీనిపై యడవలి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు వైద్యాధికారి తీరుపై అసహనం వ్యక్తం చేశారు. వెంటనే వార్తా దినపత్రికలో ప్రచురించిన కథనంపై స్పందించిన వైద్యాధికారులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మాజీ సీఎం వివిధ స్టిక్కర్లను వెంటనే తొలగించారు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి స్టిక్కర్ల ఎక్కడా లేవని, అన్నింటినీ తొలగించామని వైద్యాధికారి శ్రీలక్ష్మి ప్రభాతవార్తకు తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్న రోజుల్లో వాటిపై న్యూస్ పేపర్లు అంటించడం జరిగింది. ప్రస్తుతం అవి తొలిగిపోవడంతోనే మాజీ సీఎం స్టిక్కర్‌లు కనిపించాయని ఆమె తెలిపారు.

# ఘనంగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం వర్ధంతి వేడుకలు

– అబ్దుల్‌కలాం సేవలు మరువలేనివి – హెచ్‌ఎం ఫయాజుద్దీన్

**ఆదోనిటౌన్, జూలై27, ప్రభాతవార్త :**



భారత మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ ఏపీజే అబ్దుల్‌కలాం సేవలు మరువలేనివని హెచ్‌ఎం ఫయాజుద్దీన్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో ఏపీజే అబ్దుల్‌కలాం వర్ధంతి కార్యక్రమాన్ని చేపట్టారు. ఏపీజే అబ్దుల్‌కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్‌కలాం తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో ఒక తమిళ ముస్లీం కుటుంబంలో జన్మించాడన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా చిన్నతనంతో వార్తా పత్రికలు పంపిణీ చేసే పనిలో చేరాడన్నారు. పాఠశాలలో సగటు మార్కులు వచ్చినప్పటికీ నేర్చుకోవడానికి తపన పడేవాడన్నారు. చదువులో రాణించి, బాలిస్టిక్ క్షిపణి, ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషి చేశడన్నారు. 2002 రాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీ అతడిని రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రతిపాదించగా ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిందన్నారు. రాష్ట్రపతిగా సేవలు అందించి దేశాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాడన్నారు. ఆయనను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్‌నాయుడు, రామయ్య, ప్రహ్లాద, ప్రసాద్, అనీల్, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మహాసభను విజయవంతం చేయండి

– సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు



**బనగానపల్లె, జూలై 27, ప్రభాతవార్త ః**

జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు ఈనెల 30, 31న డోన్ పట్టణంలో జరిగే సిపిఐ నంద్యాల జిల్లా మహాసభను విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో మండల కార్యదరి ్శ ఎ శివయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర ్భంగా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ జిల్లా మహా సభలో నిరుద్యోగ సమస్య, రైతాంగానికి సంబంధించిన ప్రాజెక్టు మీద వలసల నివారణ కోసం అగ్రికల్చర్‌యూనివర్శిటి స్థానిక యువతకు పరిశ్రమలో ఉద్యోగ కల్పన మీద, నాపరాయి పరిశ్రమ, టూరిజం డెవలప్‌మెంట్, రైతాంగ అనేక సమస్యల మీద చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. నేడు ఎస్సీ, ఎస్టీ, బిసి అణగారిన వర్గాలకు సముచిత స్థానం లేదన్నారు. ప్రభుత్వాలు మారినప్పటికి పేదలు పేదలుగానే మిగులుతున్నారని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి అమలు చేయడం లేదని విమర్శించారు. డోన్ పట్టణంలోని జరిగే మహాసభలకు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ ్యలు, సిపిఐ నాయకులు హాజరవుతున్న ఈసభకు నియోజకవర్గం నుండి కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, యువకులు, మహిళలు, సిపిఐ కార్యకర్తలు పెద్ద సంఖ ్యలో హాజరయి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవులు, సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

# ఘనంగా రంకాసిం జార్తులు

**రుద్రవరం, జూలై 27, ప్రభాతవార్త ః**



మండల పరిధిలోని కొండమాయపల్లె గ్రామంలో ఘనంగా ఆదివారం రంకాసిం జార్తుల వేడుకలు గ్రామ పెద్దలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్థులు పీర్లచావిడి వద్దకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ఫతేహాలు నిర్వహించారు. అనంతరం రంకాసిం స్వామి గ్రామంలో పలు వీధుల వెంబడి మంగళవాయిద్యాలతో ఊరేగుతూ ప్రజలకు దర్శనం ఇచ్చారు.

## అబ్దుల్ కలాం సూత్రాలు ప్రపంచానికి ఆదర్శం

– బ్రహ్మానందాచారి

**బనగానపల్లె, జూలై 27, ప్రభాతవార్త ః**



మండల పరిధిలోని పలుకూరు గ్రామంలో శ్రీజెకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీజెఎస్‌ఎస్ బ్రహ్మానందాచారి మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్థంతి పురస్కరించుకొని అబ్దుల్ కలాం విశిష్టతపై ఆదివారం ఏర్పాటు చేశారు. మొదట అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసిన బ్రహ్మానందాచారి. అనంతరం సదస్సునుద్దేశించి మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సూత్రాలు ప్రపంచానికి ఆదర్శమని విద్య ద్వారా ఏదైనా సాధించవచ్చుని నిరూపించిన గొప్ప వ ్యక్తి అబ్దుల్ కలాం అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతిఒక్కరు తమ పిల్లలను చదివించాలని చదువుకు ధనిక, పేద తేడా లేదని అబ్ ్దల్ కలాం నిరూపించారన్నారు. మీరు కలలు కనండి ఆ కలలను లక్ష్యంగా ఏర్పాటుచేసుకోండి అన్నారు. అబ్దుల్ కలాం గురించి 1వ తరగతి నుంచి పీజీ వరకు పాఠ్యాంశాలు ప్రవేశపెట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను బ్రహ ్మనందాచారి విజ్ఞప్తి చేశారు. మోహన్‌రెడ్డి, బాల హనుమంతు, సైకిల్‌షాపు బాష, శ్రీను, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం..!

**: సీఎం నిర్ణయాలతో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి**

**: రాష్ట్ర మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి**



**చిప్పగిరి, జూలై 27, ప్రభాతవార్త :**
ప్రజా సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యొక్క ముఖ్య ధ్యేయం అని, రాష్ట్ర మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిప్పగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర మహిళా నాయకురాలు, ఆలూరు నియోజకవర్గం నాయకురాలు వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ముఖ్య మంత్రి మాట నిలబెట్టుకున్నాడని దీంతో రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొ న్నారు. నవరత్నాలు ఒకటే కాదు సంక్షేమంతో పాటు అభివృద్ధి కావాలని రాష్ట్ర ప్రజలంతా ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు తో సాధ్యమని సీఎంకు పట్టం కట్టారన్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ , ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, అమలయితాయన్నారు. మరికొన్ని రోజుల్లో మిగతా హామీలు కూడా నెరవేర్చుటకు ముఖ్యమంత్రి ప్రణాళికను ఏర్పాటు చేసుకున్నట్లు తెలియజేశారు. ఆలూరు నియోజకవర్గం లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఎంచుకొని సభ్యత్వ నమోదు, సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ముమ్మరం చేసి కార్యకర్తల్లో మనో ఉత్సా హం నింపినట్లు తెలియజేశారు. తెలుగుదేశం అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే తెలుగుదేశం అని సీఎం నిరూపించాడని దీనికి కారణం ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు అని తెలియజేశారు. ఆలూరు నియోజకవర్గం పరిస్థితు లపై పాత్రికేయులు ప్రశ్నించగా మీకు తెలియని విషయాలు ఏమున్నాయి అంటూ వైకుంఠం జ్యోతి మాట దాటేశారు. అనంతరం రాష్ట్ర మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతిని టిడిపి నాయకు లు శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. టిడిపి సీనియర్ యువ నాయకులు కొండ రామాంజనేయులు, పెద్దన్న, సత్తన్న, గారింటి జాన్, నెమకల్లు నాగరాజు, ఆలూరు రెహ్మాన్, వైకుంఠం జితేంద్ర, తో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిద్దాం

**- ఏపీ రైతు సంఘం**

**పాములపాడు రూరల్, జూలై 27, ప్రభాతవార్త :**




అమెరికా ఖండంలోని ఏకైక సోషలిస్టు దేశం ప్రపంచ కార్మికవర్గానికి క్యూబా స్ఫూర్తిదాయకమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్, జిల్లా నాయకులు బి రామేశ్వర్‌రావులు అన్నారు. ఏపీ రైతు సంఘం అధ్వర్యంలో మండలంలోని లింగాల గ్రామంలో విరాళాలు సేకరించారు. ఈసందర భంగా రైతు సంఘం కార్యదర్శి రాజశేఖర్, నాయకులు బి రామేశ్వర్‌రావులు మాట్లాడుతూ విద్య, వైద్యం పూర్తిగా ప్రజల హక్కు నేటికి ఒకశాతం కూడ ప్రైవేట్ రంగంలో కూ య్బా అడుగుపెట్టలేకపోయిందని వారు గుర్తుచేశారు. సోషలిస్టు విధానాలను సంపూర్ణంగా అమలుచేస్తున్న ఏకైక సోషలిస్టు దేశం క్యూబా అన్నారు. ప్రపంచమంతా మానవత్వం అంటే ఏమిటో అపదలో ముఖ్యంగా 2020 కోవిడ్ కాలంలో వైద్యం అందించడంలో ప్రపంచానికి ధీటుగా మారిన దేశం క్యూబా అన్నారు. కోవిడ్ కాలంలో 52 దేశాలకు ప్రత్యక్షంగా మందులు, వైద్యపరంగా సేవలు అందించి క్యూబా దేశం సహాయపడిందన్నారు. వివిధ దేశాలకు వేలాది మంది వైద్యులను పంపించి దేశం క్యూబా అన్నారు. సోషలిస్టు క్యూబా ప్రజలను అదుకోవడం నేడు ప్రపంచ కార్మిక, రైతు, ప్రజల కర్తవ్యమని వారన్నారు. క్యూబాకు సంఘీభావ నిధిని విరాళాలుఇస్తు తోడ్పడాలని వారన్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, నాయకులు బాలయేసు, ఎస్ఆర్ రమణ, టైలర్ రమణ, రాజు, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖలో భర్తీకాని పోస్టులు

**పత్తికొండ, జూలై 27, ప్రభాతవార్త :**




పట్టణంలోని మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖలో పోష్టులు భర్తీ కాకపోవడంతో విద్యార్థినీలు చదువులకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. బాలసదనం నందు ఖాళీగా ఉన్న హెల్స్ రా హౌస్, కీపర్ కుక్ హెల్పర్ మరియు నైట్ వాచ్‌మెన్, పార్ట్ టైం టీచరల్నుఉ ఎడ్యుకేటర్ హార్ట్ అండ్ క్రాఫ్ట్ కం మ్యూజిక్ టీచర్,ఇన్‌స్ట్రక్చర్ కం యోగా టీచర్ వంటి ఖాళీగా ఉన్న భర్తీ కాక పోవడంతో,విద్యార్థినీలకు విద్యను అంధించడంలో జిల్లా అధికారులు విఫలం చెందారు. బాలల సంరక్షణ విద్యార్థినీలు విధ్యుత్ తోపాటు నైపుణ్యాలను ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారు. ఇప్పటి కైన ఉన్నత అధికారులు చొరవ చూపి బాల సదనంలోని ఖాళీ పోష్టులను భర్తీ చేయాలని ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.

# ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించడంలో ప్రభుత్వ వైఫల్యం - ఎస్టీయు

**కర్నూలు విద్య , జూలై 27, ప్రభాతవార్త :**




మే జూన్ నెలల్లో పదోన్నతులు/బదిలీలు పొందిన ఉపాధ్యాయులకు తక్షణమే జీతాలు చెల్లించాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సలాం ఖాన్ ఎస్టీయు భవన్ నందు ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కార్యదర్శి టికే జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖ మే, జూన్ నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో బదిలీలు, పదోన్నతలు జరిగాయని కొత్తగా మంజూరైన ఉన్నత పాఠశాలల ప్రధనోపాధ్యాయుల, ప్రాధమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల, పాఠశాల సహాయకుల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల పోస్టులలో నియమితులయిన వేలాది మంది ఉపాధ్యాయులకు రెండు నెలలు గడుసు ్తన్నా జీతాలు చెల్లించలేకపోవడం విద్యాశాఖ నిర్లక్ష్యానికి నిదర్శమని ప్రభుత్వాన్ని విమర్శించారు. నెల నెల ఇంటి అద్దెలు, ఇంటి రుణాలు, వ్యక్తిగత రుణాలు చెల్లించాల్సి ఉంటుందని చెక్ బౌన్స్ అవుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ క్యాడర్ స్ట్రేంత్ పొజిషన్ ఐడిలను క్రియేట్‌చేసి జీతాల బిల్లుల గడువును పొడిగించి తక్షణమే జీతాలు చెలి ్లంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా 12వ పిఆర్సీ కమిషన్‌ను, 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని 11వ పిఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీనియర్ నాయకులు ఇస్మాయిల్ సాహెబ్, అబ్దుల్ రహీం, దేవదాసు, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# 29న పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశం

**నందికొట్కూరు, జూలై 27, ప్రభాతవార్త :**
ఈ నెల 29న పట్టణఫ పురపాలక సంఘ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడుతుందని కమీషనర్ ఎస్.బేబి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి, ఇతర సమస్యలపై పాలక వర్గం చర్చిస్తుందని కావున సంభంధిత శాఖ అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కమీషనర్ పేర్కొన్నారు.

# శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, జులై27, ప్రభాతవార్త :**
లోక కల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# ఆత్మకూరు మండల ఖాజీగా ఆలీమ్ మౌలాన షేక్ ముర్తుజావలి రాషాది

**: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి కృతజ్ఞతలు**

**: ఎంఎల్‌ఏకు పూలమాల, శాలవతో ఘనంగా సత్కరించిన మైనార్టీ సోదరులు**

**ఆత్మకూరు, జూలై27, ప్రభాతవార్త :**



కూటమి ప్రభుత్వంలో మైనార్టీలను అన్ని విదాలుగా అభివృద్ధి చేసే దిశగా శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రత్యేకొ చొరవ తీసుకున్నారు. ఆత్మకూరు మండల ఖాజీగా బాధ్యతలు చేపట్టిన ఆలీమ్ మౌలాన షేక్ ముర్తుజావలి రాషాది ఆదివారం వేల్పనూరు గ్రామంలోని ఎంఎల్ఏ స్వగృహంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్ ఆధ్వర్యంలో పూలమాలలు శాలువలతో మైనార్టీ సోదరులను ఘనంగా సత్కరించి ఎంఎల్ఏకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో మైనార్టీల అభివృద్ధి సంక్షేమంతో పాటు పెద్దపీఠ వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉలమాలు, మైనార్టీ సోదరులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పగడం సుంకన్న మృతికి పలువురు నాయకులు సంతాపం

**పగిడ్యాల, జూలై 27, ప్రభాతవార్త :**





పగిడ్యాలకు ఎస్‌సి కాలనీకి చెందిన పగడం సుంకన్న (51) బ్రైన్‌స్టోక్‌తో కర్నూలు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ కోలుకోలేక శనివారం రాత్రి మృతిచెందాడు. దీంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. సుంకన్న మృతి చెందిన సమాచారం తెలియడంతో ఎస్సీకాలనీలో విషాదచాయలు అలుముకున్నాయి. హైదరాబాదులోని ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న సుంకన్న బ్రె ్నస్టోకునకు గురికావడంతో కర్నూలు ఆసుపత్రికి తరలించారు. అయితే కోలుకోలేక మృతి చెందాడు. ఈయనకు భార్య నాగమణి, కుమారులు కౌసిక్, కార్తీక్ ఉన్నారు. ఆదివారం సుంకన్న పార్థివదేహాన్ని కర్నూలు నుండి పగిడ్యాలకు తరలించారు. సమాచారం తెలియడంతో మండల వైఎస్ఆర్‌పిసిపి మండల అధ్యక్షులు మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, మండల టిడిపి నాయకులు పుల్యాల రాజశేఖరెడ్డి, ఓగిలి శ్రీనివాసులు సుంకన్న పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలువేసి నివాళ్ళు అర్పించారు. సుంకన్న మృతికి సంతాపంతోపాటు ఆయన కుటుంబ సభ్యులకుతమ ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో బందుమిత్రులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా పంపిణీ చేసిన వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు

**మంత్రాలయం, జూలై27, ప్రభాతవార్త :**



మండలంలోని 52-బసాపురం గ్రామంలో ఆదివారం యూరియా పంపిణీ చేశారు. వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు గుర్రెడ్డి భీంరెడ్డి ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ చేపట్టారు. ప్రభుత్వం అందిస్తున్న యూరియాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ అధికారులు కూడా యూరియాను పక్కదోవ పట్టకుండా చూడాలన్నారు.

# ప్రారంభమైన లక్ష్మీనరసింహాస్వామి పూజలు

**కొలిమిగుండ్ల, జూలై 27, ప్రభాతవార్త :**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని కొండమీద వెలసిన శ్రీలక్ష్మీనరసింహాస్వామి మహాసంప్రోక్షణ కుంభాభిషేక పూజలు ఆదివారం రోజు తిరుపతి తిరుమల దేవస్థానముల అగమ పండితులచే రాంకో సిమెంట్స్ లిమిటెడ్ వారి సౌజన్యంతో పూజలు ప్రారంభించారు. ఆదివారం ఉదయం నూతన విగ్రహాముల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి శ్రీవిష్ణు సహస్రనామ పారాయణ ఆచార్య అనుజ్ఞ విశ్వసేనపూజ పుణ్యాహావచనం, రక్షాబంధనం, రుత్విక్‌వరణం, మృతహాగ్రహనం, అంకురారోహణం, అంకురార్పణ హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాలు అందజేశారు.

# అమ్మవారికి భీమారెడ్డి ప్రత్యేక పూజలు

**మంత్రాలయం, జూలై27, ప్రభాతవార్త ;**



ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలం గద్దెరాళ్ల గ్రామంలో వెలిసిన శ్రీ గద్దెరాళ్ల మారెమ్మవ్వ వారిని ఆదివారం వైఎస్సార్సీపీ మంత్రాలయం మండలాధ్యక్షులు జి.భీమారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆయన సతీమణి మాజీ ఎంపీపీ జి.రాజేశ్వరి, కుమార్తె గాయత్రితో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకునా న్నరు. ఈ సందర్భంగా పూజారులు వారికి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు.

# విఆర్ లక్ష్మీరెడ్డిని కలిసిన ముస్లీం పెద్దలు

**కొలిమిగుండ్ల, జూలై 27, ప్రభాతవార్త :**



కొలిమిగుండ్ల మండల పరిధిలోని కనకాద్రిపల్లె గ్రామంలో ఆదివారం మండల ముస్లీం మైనార్టీ కమిటీ సభ్యులు గ్రామ మసీదులో ముస్లీంలు సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామ టిడిపి నాయకుడు నియోజకవర్గ కన్వీనర్ వి ఆర్ లక్ష్మీరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో టి వెంకటమల్లారెడ్డి, సర్పంచ్ శివశంకర్, ముస్లీం నాయకులు బయకాటి ఉశేన్, బొజ్జన్న, ఇతర ముస్లీం సోదరులందరు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేక వ్యక్తి మృతి

**: వడ్లరామాపురం గ్రామ వాసిగా గుర్తింపు**

**: సంఘటన స్థలంలో మృతదేహాని పరిశీలిస్తున్న సిఐ రాము**

**: 100 కాల్ పోన్ చేసి సమాచారం ఇచ్చిన అమాలపురం గ్రామస్తులు**

**ఆత్మకూరు, జూలై27, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని వడ్లరామాపురం గ్రామానికి చెందిన మంగలి నాగభూషణం అనే వ్యక్తి మతిస్థితిమితం లేకపోవడంతో ఇంటిని వదిలి పెట్టి గత మూడు రోజుల క్రితం ఆత్మకూరు మండల పరిధిలోని అమాలపురం గ్రామ పంట పొలాలో ఒంటరిగా తిరుగుతున్న వ్యక్తిని గమనించిన కూలీలు అతని మళ్లీ తిరిగి గ్రామంలోని తీసుకొని వెళ్లారు. మతిస్థిమితంతో పాటు అతనికి మూర్ఛవ్యాది రావడంతో పంట పొలాలోని కాల్వలో మృతి చెందిన శవం గుర్తించిన గ్రామస్తులు వెంటనే 100కి పోన్ చేసి సమాచారం ఇవ్వడంతో విషయం తెలుసుకున్న అర్బన్ సిఐ రాము సంఘటన స్థలాని చేరుకోని మృతదేహాని పరిశీలన చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు మానశిక పరిస్థితి సరిగ్గలేకపోవడంతో నాగభూషనంకు మతిస్థిమితం లేకపోవడంతో ఇతని బార్య నందికొట్కూరులో విడిపోవడంతో ఇతను ఇంటి నుంచి వెళ్లిపోయిపోవడం జరిగిందన్నారు. తల్లిదగ్గర ఉంటూ జీవనం కొనసాగిస్తున్న నాగభూషనం సరైన మతిస్థిమితం లేకపోవడంతోనే ఈ సంఘటన జరిగి ఉండవచ్చని అర్బన్ సిఐ రాము తెలిపారు. బంధువులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన్నట్లు చెప్పారు.



# ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**వెల్దుర్తి, జులై27, ప్రభాతవార్త :**



ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ ధే య్యమని జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు అన్నారు. మండలంలోని పుల్లగుమ్మి కలుగోట్ల,క్రిష్ణాపురం గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే య కెఇ శ్యాంబాబు ఆదేశాల మేరకు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం లో భాగంగా కూటమి ప్రభుత్వ పాలన గురించి వారు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఫించన్లు, తల్లికివందనం, డిఎస్సీ, ఉద్యోగఅవకాశాలు, ఫీజురీఎంబర్స్‌మెంట్ ఇలా చాలా సంక్షేమపథకాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పలు సంక్షేమపథకాలను అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాయంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల తెదేపా నాయకులు పత్తికొండ మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మెన్ పల్లుగుమ్మి మురసాని నాగేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, కలుగోట్ల సర్పంచ్ మద్దిలేటి, ఎం.జయరాముడు, సూదేపల్లి మాజీ ఎంపిటిసి రామాంజనేయులు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటిలాడిన దేవరగట్టు

**హోళగుంద, జులై27, ప్రభాతవార్త :**



రాష్ట్రంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాల మల్లేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ మాసం మొదటి ఆదివారం సందర్భంగా దేవరగట్టు భక్తులతో కిటకిట లాడింది శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి అభిషేకం బిల్వ అర్చన బండారు అర్చన అమ్మా వారికి కుంకుమ అర్చన ఆకు పూజ మహా మంగళ హారతి తదితర శేష ప్రత్యేక పూజలు చేపట్టినట్లు అర్చకులు పంప స్వామి మహేష్ స్వామి తెలిపారు చిన్నరాలు కుంకుమ బండారు అట్టిస్తూ గిరి పైకి ఎక్కారు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ తరఫున అన్నదాన్నం కార్యక్రమం చేపట్టారు.

# నాగదేవత శివలింగం బసవేశ్వర విగ్రహా ప్రతిష్టా

**హోళగుంద, జులై27, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో శ్రావణమాసంలో నాగల చవితి సందర్భంగా శ్రీ నాగ దేవత మరియు శివలింగం, మరియు బసవేశ్వర విగ్రహాలను ప్రతిష్టించడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ముందుగ విగ్రహాలకు గంగిపూజ మరియు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు అనంతరం విగ్రహాలకు అభిషేకాలు మహా మంగళహారతి నైవేద్యం సమర్పించి గ్రామస్తులు తమ మొక్కుబొడును చెల్లించుకున్నారు సమృద్ధిగా వర్షాలు కురవాలని పాడిపంటలతో ప్రజలు సంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని దేవుళ్ళను వేడుకున్నారు. గ్రామ పెద్దలు ప్రజలు యువకులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామీణ, పట్టణాలలో అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు

**: జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా, డిఎస్పీ రామాంజి నాయక్ ఆదేశాలతో**
**: కార్డెన్ సెర్చ్ ఆఫరేషన్ విజయవంతం**
**: సరైన రికార్డులు లేని 12 బైక్‌లు, 4బీర్లు, 4మద్యం బాటిళ్లు స్వాదీనం**
**: క్రిష్ణాపురం గ్రామంలో పోలీసు సిబ్బందితో కలసి అనుమానిత ఇళ్ళలో సోదాలు**



**ఆత్మకూరు, జూలై27, ప్రభాతవార్త:** శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ గ్రామీణ పట్టణాలలో అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని ఆత్మకూరు అర్బన్ సిఐ రాము తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని క్రిష్ణాపురం గ్రామంలో కార్డెన్ సెర్చ్ ఆఫరేషన్ కొనసాగించారు. ఈ ఆపరేషన్‌లో సరైన రికార్డులు లేని 12 బైక్‌లు, 4 బీరు బాటిళ్లు, 4 మద్యం బాటిళ్లు స్వాదీనం చేసుకోని కేసు నమోదు చేసిన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ రాము మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆత్మకూరు పోలీసు సబ్ డివిజనల్ అధికారి రామాంజి నాయక్ ఆదేశాలతో గ్రామీణ ప్రాంతాలలో కార్డెన్ సెర్చ్ ఆఫరేషన్ కొనసాగించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కార్డెన్ సెర్చ్‌లో భాగంగా ప్రజలకు శాంతి భద్రతలపై అవగాహన కలి ్పంచామన్నారు. అనుమానుస్పదంగా ఉన్న ఇళ్ళను సోదాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో యువత చెడు అలవాట్లకు బానిసలుగా మార్ఛి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కల్పించుకోవడంలో ముందుండాలన్నారు. తప్పు చేస్తే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని ఘాట్‌గా హెచ్చరించారు. ఏవైన మనస్పర్ధాలతో ఘర ్షలు చేసుకునే విదంగా ఉంటే ఆ సమస్యలను వెంటనే పోలీసుల అధికారుల దృష్టికి తీసుకోని రావాలని ప్రజలకు వివరించారు. పొలం, కుటుంబ సమస్యలు, బెల్టు షాప్, నాటుసారా మత్తు పదార్థాలు వంటి వ్యాపారాలను కొనసాగిస్తే తాట తీస్తానని తెలియజేశారు. ఏవైన ప్రజా సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకోని వస్తే ఆ సమ్యలను పరిష్కరించే విదంగా పోలీసు సేవలను ప్రజలకు విస్తృతంగా అందించే విదంగా విధులు నిర్వహిస్తామన్నారు. వీరి వెంటా ఆత్మకూరు ఎస్ఐ వెంకటనారాయణరెడ్డి, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- ఎంపీపీ రాఘువేంద్రారెడ్డి**



**ఆళ్లగడ్డ, జూలై 27, ప్రభాతవార్తః** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆళ్లగడ్డ ఎంపీపీ సజ్జల రాఘువేంద్రారెడ్డి సూచించారు. ఆదివారం పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ మండల సమావేశానికి అధికారులందరు హాజరుకావాలని అయా శాఖలకు సంబంధిత అధికారులందరు సభ్యులు అడిగినప్రశ్నలకు వివరణ తెలపాలని అలాగే వారు చేయబోయే కార్యక్రమాల గురించి సమావేశంలో తెలపాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రత అందుకు అన్నిశాఖల అధికారులు గ్రామాల్లోపర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిస్కరించాలన్నారు. గ్రామాల్లో చెత్త, కాల్వల్లోని మురికితీసివేయాలని అందుకు సంబంధిత గ్రామ సర్పంచ్‌లు అధికారులు సచివాలయ సిబ ్బంది తోడ్పాటు అందించి ఎలాంటి అంటువ్యాధులు రాకుండా చూడాలన్నారు. అలాగే గ్రామాల్లో తాగునీటి విషయంలో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తెలుగుగంగ అయకట్టు కింద ఉన్న పొలాలకుసంబంధించిన రైతులు నాలుగు సంవత ్సరాల నీటి తీరువా పన్ను వసూలు చేయాలని సర్పంచ్‌లు నా దృష్టికి తెచ్చారన్నారు. అందుకు ఎమ్మార్వో జ్యోతిరత్నకుమారి స్పందించి రైతులకు న్యాయం చేయాలని ఒకేమారు నాలుగు సంవత ్సరాల నీటి తీరువా పన్ను కట్టాలంటే కష్టతరం అవుతుందని ఈ విషయంపై పునరాలోచించాలని తెలిపారు. అనంతరం మండల రెవిన్యూ అధికారి నర్సిరెడ్డి మాట్లాడుతూ రైతులకు సంబంధించిన నీటి పన్ను గురించి పై అధికారులకు తెలియజేస్తామన్నారు. తదుపరి ఎంపీపీ తిరిగి మాట్లాడుతూ ప్రతి అధికారి తప్పనిసరిగా గ్రామాల సమస్యలపై దృష్టి సారించి గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని ఆయన తెలిపారు. అంతకు ముందు ఎంపీడిఓ నూర్జహాన్ మాట్లాడారు. ఈకార్యక్రమంలో మండల వైస్ ప్రసిరెడ్డి నాసరి లక్ష్మీ ్మనరసింహా ప్రసాద్, దాదాపీర్, సర ్పంచ్‌లు, ఎంపీటీసీలు అయా శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు



**కొత్తపల్లె, జూలై 27, ప్రభాతవార్తః** గ్రామాల్లో అసాంఘీక కార్య క్రమాలకు పాల్పడితేచర్యలు తప్పవని ఆత్మకూరు గ్రామీణ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. ఆయన ఆదివారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలో కొత్తపల్లె ఎస్ జయశేఖర్ ఆధ్వర్యంలో అనుమానితుల ఇళ్ళల్లో సోదాలు నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అసాంఘీక కార్యకలాపాలపై పేకాట, అక్రమ మద్యం అమ్మడం చేస్తే కేసులు నమెదుచేస్తామని హెచ్చరించారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో అల్లర్లు, గొడవలు, ఘర్షణలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదుచేస్తామన్నారు. గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న ఒక వ్యక్తి వద్ద 15 మద్యం క్వాటర్ సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామ ప్రజలతో సమావేశమై గ్రామంలో ఎటువంటి అసాంఘీక కార్యకలపాలు జరుగుతున్న వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అన్‌లైన్ మోసాలు ఓటిపి ఫ్రాడ్స్ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అప్రమత్తంగా వ్యవహారించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ ్బంది పాల్గొన్నారు.

## మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి



**నంద్యాల, జూలై 27, ప్రభాతవార్తప్రతినిధి** రాష్ట్రంలోని మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని అ సంఘం జాతీయ అద్యక్షులు వడిత్యాశంకురు నాయక్ కోరారు. అదివారము జిల్లా కేంద్రమైన నంద్యాలలోని హోటల్ సూరజ్ నందు గిరిజన రాష్ట్ర అద్యక్షులు రాజునాయక్ రాష్ట్ర కార్యదర్శి రవి అద్యర్యంలో వివిద గిరిజన సంఘాల రౌండు టేబుట్ సమావేషము నిర్వహించారు. ఇందులోపాల్గొన్న జాతీయ అద్యక్షులు వడిత్యా శంకరునాయక్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రము వచ్చి 78 సంవత్సరాలు అయిన కూడా నేటికి లక్షలాది మంది గిరిజనులకు కనీసంకూడు గూడు నీడ లేక పరితపిస్తున్నారని అన్నారు. ఇప్పటికి రేషన్ కార్డు అదారు కార్డు లేక దుర్బరమైన జీతాలు గుడుపుతున్నారన్నారు. రాష్ట్ర అద్యక్షులు రాజునాయక్ మాట్లాడుతూ1962 నుండి 67 చట్ట సభలు నిర్వహించిన ఎన్నికల్లో జిల్లాలను ఒక యూనిట్ తీసుకుని రిజర్వేషన్ అందించడము వలన మైదాన ప్రాంతాల్లో అప్పటి ఎన్నికలల్లో పాల్గొనే అవకాశముఉండేదన్నారు. ఈకార్యక్రమాలు వివిద సంఘాల గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా యోగ సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

**కర్నూల్ హాస్పిటల్ జూలై 27 ప్రభాతవార్త** జిల్లా యోగ సంఘం ఎన్నికలు ఆదివారం కర్నూలు నగరంలోని కృష్ణ నగర్ లో ఉన్న జిల్లా యోగ సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ ఎన్నికలలో జిల్లా సంఘం చైర్మన్ గా దండు లక్ష్మీకాంత రెడ్డి, అధ్యక్షుడిగా అవినాష్ శెట్టి, కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా డాక్టర్ ఎస్. ముంతాజ్ బేగం, ప్రధాన కార్యదర్శిగా కురువ మునిస్వామి, కోశాధికారిగా కుమ్మరి విజయకుమార్, ఉపాధ్యక్షులుగా ఎం.వి సాయికృష్ణ, బి.శ్రీనివాసులు, ఎం.శశిధర్, ఏ.బ్రహ్మానంద రెడ్డి, సంయుక్త కార్యదర్శిలు గా లోకేష్, విజయ భాస్కర్ రెడ్డి, దండు విద్యాసాగర్, కేశవ, కార్యవర్గ సభ్యులుగా నాగ గణేష్, శ్రీనివాసులు, టి లక్ష్మీకాంత్, కే.విశ్వ తేజ, రోజా మణి, రవి లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి అద్వకేట్ శ్రీనివాసులు ప్రకటించారు. ఒలంపిక్ సంఘం నుంచి జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి జి.శ్రీనివాసులు అబ్జర్వర్ గా వ్యవహరించగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నుంచి ఎన్నికలకు పరిశీలకులుగా అథ్లెటిక్స్ శిక్షకుడు కాశీ రావు, రాష్ట్ర యోగ సంఘం నుంచి ఎన్నికల పరిశీలకులుగా ఈశ్వర్ నాయుడులు వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన సంఘం చైర్మన్ దండు లక్ష్మీకాంత్ రెడ్డి, అధ్యక్షుడు అవినాష్ శెట్టి లు మాట్లాడుతూ జిల్లాలో కలిసికట్టుగా యోగ అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. యోగ క్రీడాకారుల సంక్షేమానికి ఎన్నికైన ప్రతి సభ్యుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ నాలుగు సంవత్సరాల పాటు కొనసాగుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషితో యోగాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు. యోగ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్నారు.



# ఎన్నికల హామీలను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి

**- ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**నందికొట్కూరు, జూలై 27, ప్రభాతవార్త:** ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడని నియోజక వర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆదివారం సి.ఎం.ఆదేశాల మేరకు మండల పరిధిలోని దామగట్ల గ్రామంలో ఎంపిటిసి తిప్పారెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొనగా స్తానిక నాయకులు ఆయన ఘన స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వ 14 నెలల కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. సూపర్ సిక్స్ పథకాలలో తల్లికి వందనం, అన్నక్యాంటీన్లు, ఉచిత గ్యాస్ సిలెండర్లు, మెగా డియస్సీ పూర్తి చేయడం జరిగిందని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, నిరుద్యోగ భృతి ఇవ్వడం జరుగుతుందని, ఇంకా ఏమైన సమస్యలు ఉంటే తెలపాలని ఆయన ప్రజలను అడిగి తెలుసుకున్నారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు అండగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, టిడిపి నాయకులు డీలర్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ రంగస్వామి, కాజా, నాగభూషణం, జయప్రకాష్, కిరణ్, రత్నం, సద్దాం హుస్సేన్, క్లస్టర్ ఇన్‌చారీఙ్జలు, బూత్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ ప్రభుత్వ దెయ్యం.



**ఆదోని రూరల్ జులై 27 ప్రభాత వార్త.** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ దెయ్యం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు ఆదివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా ఆదోని మండలంలోని మండగిరి గ్రామపంచాయతీ పరిధిలోని అమరావతి ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఎక్స్ ఎంపీపీ మురళి, యూనిట్ ఇన్చార్జ్ రామకృష్ణ బూత్ఇంచార్జ్ బాబురావు, సాదిక్ వల్లి లక్ష్మీనారాయణ చిరంజీవి నాగరాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు

# పసికందుల.. కడుపు కొడుతున్నారు..!

**: ఆన్లైన్లో మెనూ లో అన్ని ఇచ్చినట్లు.. అంగన్వాడి సెంటర్లో మాత్రం ఏమీ ఉండవు.**
**: ఆన్లైన్లో పిల్లలు ఉన్నట్లు.. సెంటర్లో మాత్రం ఉండరు.**
**: అంగన్వాడి సెంటర్లో అమలు కాని మెనూ.. పర్యవేక్షణలో ఐసిడిఎస్ అధికారులు విఫలం.?**



**ఆదోని రూరల్ జులై 27 ప్రభాతవార్త :** గర్భిణీలు పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 1975లో అంగన్వాడి సెంటర్లను ప్రారంభించారు. పిల్లలు మరియు బాలింత గర్భిణులు పౌష్టిక ఆహార లోపం ఉంటుందని ఉద్దేశంతో పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ ద్వారా లబ్ధిదారులకు చరవేస్తుంది. అంగన్వాడి సెంటర్లలో మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల లోపు వరకు బాల బాలికలకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందజేస్తుంది. అదేవిధంగా జీరో నుంచి ఐదు సంవత్సరాల వరకు ఆ పిల్లలు గర్భిణీలు బాలింతలకు మెనూ ప్రకారం కొన్ని సరుకులను టేక్ హోమ్ పద్ధతి ద్వారా ఆదోని నియోజకవర్గం లో మాత్రం చాలా అంగన్వాడి సెంటర్లలో మెనూ ప్రకారం అందించకుండా పసికందుల కలుపుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మెనూ ప్రకారం అందించాల్సిన సరుకులలో సక్రమంగా అందించకుండా పైనుంచి సరుకులు తక్కువ వచ్చాయని చెబుతూ పిల్లలను గర్భిణీ బాలింతలను ఇబ్బందులకు గురి చేస్తూ వారి కడుపు కొడుతూ దొడ్డి దారుణ బయటకు విక్రయిస్తున్నారని ఆరోపణ...? ఈ విధంగా చేయటం వల్ల ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు వస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కొన్ని అంగన్వాడి సెంటర్లో అయితే అంగన్వాడి వర్కర్లు సెంటర్కు వెళ్లకుండానే ఆయాలతో సెంటర్లో కొనసాగిస్తూ సెంటర్లో వచ్చిన బాల బాలికలకు మధ్యాహ్న సమయంలో ఆహారాన్ని కూడా అందించకుండా పిల్లలను ఇంటికి పంపిన దాఖలాలు ఉన్నాయని పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఆన్లైన్లో మాత్రం అంగన్వాడి సెంటర్లో అందరూ విద్యార్థులు వచ్చినట్లు అటెండెన్స్ వేసుకొని బిల్లులు తీసుకుంటూ విద్యార్థినిలకు మాత్రం అందించకుండా అప్పుడు అటెన్సీలు వేసుకుంటూ ప్రభుత్వ ఖజానాన్ని డొల్ల కొడుతూ సొమ్ము చేసుకుంటూ జోబులు నింపుకుంటున్నారు. అంగన్వాడి సెంటర్ లపై ఐసిడిఎస్ అధికారులు ఎందుకు తనిఖీలు చేయట్లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లేక అంగన్వాడి సెంటర్లో జరుగుతున్న తతాంగం మొత్తం వారికి తెలుసా...? లేకపోతే పై స్థాయి అధికారులకు అంగన్వాడి సెంటర్ల వర్కర్లు ముడుపులు ఏమైనా అందిస్తున్నారా అనే పలు అనుమానాలకు దారితీస్తుంది. ఏదేమైనప్పటికీ ఐసీడీఎస్ అధికారుల నిర్లక్ష్యమో వాటా తత్త్వమో తెలియదో కానీ కడుపులా కొడుతూ పాపాన్ని నెత్తిన మూసుకుంటున్నారని విద్యార్థి తల్లిదండ్రులు ఆరాపిస్తున్నారు.

# ఉపాధిలో కొత్త నిబంధనలతో బేంబేలు ఎత్తుతున్న అధికారులు?



**: దొంగ హాజరుకు చెక్**
**: అప్‌లోడు చేయకుంటే కూలీ కట్**
**: పనిచేసే ప్రతికికూలీకి చేరుతున్న డబ్బులు**
**: అనందోత్సవములో పనిచేసే కూలీ**

**నంద్యాల, జూలై 27, ప్రభాతవార్తప్రతినిధి** మహాత్మగాంది జాతీయ ఉపాది హామీ పథకము అంటే నిన్న మొన్నటి వరకు ఏముందిలే అదికారులతో మంచి ఉంటే పనికి వెల్లిన వెల్లన పోయిన దొంగ హాజరుతో డబ్బులు కొట్టి వేయ వచ్చు. అలాగే పనికి రాని వారికి కూడా హాజరు వేసినందు వారు అయా గ్రామాల్లో ఫీల్డు అసిస్టెంట్లకు ఇచ్చే మామూళ్లతో అందరూ కలిసి వేలాది రూపాయాలు దోచుకుంటున్న తరుణంలో జాతీయ ఉపాది మామీ పథకము నిబందనలు కేంద్రము సమూలంగా మార్పు చేస్తూ కొత్తరూల్సును ఏర్పాటు చేయడముతో దొంగ హాజరు దారులు, వారికి వత్తాసు పిలికే వారు బెంబేలు ఎత్తుతున్నారు. నిత్యము పని చేస్తున్న ఉపాది కూలీలు ఈ నింబదనలతో అనందోత్సవములో కూలీ పనులు చేస్తున్నారు. ఈ పథకము ఏర్పాటు కాక మందు అదికారులు, ఫీల్డు వర్కులు లక్షలు సంపాదించుకున్నారనే అరోపనలు బలంగా ఉన్నాయి. మొదల్లో దీనికి బియ్యం మంజూరు చేసేవారు దానికి పనికి అహార పథకము అనే పేరుండేది. అలాగే ఇందులో వాటర్ షెడును ఏర్పాటుకు శ్రీకారము చుట్టారు. ఈ వాటర్ షెడ్ల వల్ల గ్రామాల్లో కోట్లు దోచుకున్నారు. ఎందుకంటే కూలీలతో చేయించాల్సి పనులను యంత్రాలతో చేయించి బిల్లు వ్రాసుకుని కోట్లు సంపాదించారు. అలాగే అక్రమ అదాయంతో గ్రామల్లో ఇరువర్గాల మద్య పోరు కూడా జరుగుతుండేది. ఇలాంటి తరుణంలో దానిని ఉపాది హామీ పథకము మార్చి వేశారు. ఇందులో కూడ ఎన్నో గోల్ మాల్‌గోవిందా అనే రీతిలో సిబ్బంది, ఫీల్డుఅసిస్టెంట్లు లక్షలు దోచుకున్నారు. కూలీ పనులు చేసేవారు నేటికి కూలీలుగా మిగుతున్నారు. వారి మీద పెత్తనము చేసే వారు సిబ్బంది మిద్దెలు, మేడలు నిర్మికుంటున్నారు. ఎక్కడ లెక్కలు పక్కాగా ఉండవు, అంతా మాయ అనే రీతిలో ఏ గ్రామంలో చూసిన తప్పుడు లెక్కలే ఏడాదికి ఒక సారి జరిగే సామాజిక తనికిల్లో వారి బండారము మొత్తం బయట పడుతుండేది. అందులో కూడా తనికీ చేసే వారిని చాలామంది ఫీల్డు అసిస్టెంట్‌లు మ్యానేజి చేసుకుని తక్కువ రికవరీ వచ్చే విదముగా చేసుకుంటున్నారు. ఈ రీకవరి కూడా చెల్లించే వారు కాదనే అరోపనలు ఉన్నాయి. ఇలా ఉపాది అంతా గోల్ మాల్ గోవిందా అనే రీతిలో జరుతున్న తరుణంలో కేంద్రము కొత్త రూల్సును ప్రవేషపెట్టింది. దీనితో అందరికి చెక్ పడినట్లు అయింది. కూలీలకు డబ్బులు రావాలంటే అ రోజు చేసే పని, సమయం పోటో తీసి అప్‌లోడు చేయాలని నిబందనలు ఏర్పాటు చేయడముతో కంగుతుంటున్నారు. మారీన నిబందనల ప్రకారము రోజు రెండు సార్లు కూలీల పోటోలు తీసి అప్లోడ్ చేయాలి, దీనిని మోబైల్‌యాప్ ద్వారా నేషనల్ మోబైల్‌మానిటరింగ్ సిస్టమ్ యాప్ చేయాలి మొదటి సారి ఉదయం 9గంటలలోపు అప్లోలోడ్ చేయాలని ఫీల్డు అసిస్టెంట్లు పోటో తీయాలి. పంచాయితీ కార్యదర్శిపర్యవేక్షణ ,యంపిడిఓకు నివేదిక అందించాలి. అలాగే తీసిన పోటోలు మండల స్థాయి స్రూటీనా ఇవి తగినవేనా అనేది చెక్ చేయాలి. అలాగే గతంలో పంచాయితీ అసిస్టెంట్లు పని జరిగినట్లు మాన్యువల్ నమోదు చేస్తే చాలు. కానిఇపుడు 'ప్రతి కూలీ పనిలో ఉన్నట్లు నిరూపించేందుకు ప్రత్యక్షంగా పోటో తీసి అప్‌లోడు చేయాల్సి ఉంటుంది. ఫీల్డు అసిస్టెంటు రోజుకు రెండు సార్లు పోటోలు తీసి అప్‌లోడు చేయాలి. వాటిని పంచాయితీ కార్యదర్శి పోటోలు సరైనవేనా? అనే విషయాన్ని పర్యవేక్షించాలి. వాటిని యండిపిడిఓ వారికి ఒక సారి పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది.

కొత్త కండీషన్‌వల్ల వచ్చే ప్రభావం

ఈ నూతన కండీషన్ వల్ల పని చేసిన వారిక మాత్రమే వేతనము వచ్చే పరిస్థితి వచ్చి దొంగకూలీలకు చెక్ పడింది. వాస్తవానికి పనిలో పాల్గొనకుండా వేతానలు తీసుకేనే అక్రమాలను అరికట్టేందుకు ఇది కీలకము కానీ నెట్ వర్క్ లేమి, స్మార్ట్ పోన్ మౌలిక వసతుల తక్కువ తనము వంటి సమస్యలు ఉండటం అనేక సమస్యలు ఏర్పడే అవకాశము ఉందని పలువురు గ్రామ స్థాయి అదికారుల చెబుతున్నారు. దీనితో వల్ల పనిలో పారదర్శకత పెరుతుంది ప్రభుత్వం ప్రతి రూపాయి సరైన వ్యక్తికి చేరాలన్న ఉద్దేశ్యం డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థను బలపరుపస్తోంది. కానీ పల్లెటూర్లను దృస్టిలో ఉంచుకుని కొన్ని సడలింపులు ఇవ్వాలని ప్రజాప్రతినిదులు సూచిస్తున్నారనే సమాచారము

## నాటు సారా అమ్మడం తయారు చేయడం నేరం

**కర్నూల్ హాస్పిటల్ జూలై 27 ప్రభాతవార్త** ఈరోజు ఉదయం నవోదయం కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్ నేరముల నిమిత్తం కల్లూరు మండలం ఉలిందకొండ నుండి డోన్ పోవు రహదారి వద్ద వాహనాల తనిఖీ చేయుచుండగా ఒక ఇద్దరు వ్యక్తులు వారి వారి మోటార్ సైకిల్ పై సుమారు ఒక్కొక్కరు 20 లీటర్ల నాటు సారాను తరలిస్తూ ఉండగా మేము వారిని అరెస్టు చేయడం జరిగినది అరెస్టు అయిన వారిలో కొల్లంపల్లి తండాకు చెందిన భూక్య గోపాల్ నాయక్ మరియు బస్తిపాడు గ్రామానికి చెందిన బోయ పురుషోత్తం లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం అయినది. కావున నాటు సారా తయారు చేయడం అమ్మటం రవాణా చేయడం చట్టరీత్యా నేరం కావున నాటు సారాను పూర్తిగా మానివేసి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని సూచించడం జరిగింది ఈ దాడులలో ఈ ఎస్ టి ఎఫ్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ బాబు సిబ్బంది రామచంద్ర, బషీర్ మధు, ఈరన్న పాల్గొన్నారు.

## విద్యుత్ మోటార్ కేబుళ్ళ అపహరణ



**రుద్రవరం, జూలై 27, ప్రభాతవార్తః** మండల పరిధిలోని యల్లావత్తల గ్రామంలోని పంట పొలాల్లో శనివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు విద్యుత్ మోటార్ల స్టాటర్ పెటె ్ట నుంచి విద్యుత్‌మోటార్‌కు వెళ్లే కేబుల్స్‌ను దొంగలించిన సంఘటన చోటుచేసుకుంది, వివరాల్లోకి వెళ్లితే ఆ గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు శనివారం అర ్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తమ పంటపొలాల్లో ఉన్నటువంటి దాదాపు 50 మోటార్ల విద్యుత్‌కేబుల్ వైర్లను కత్తిరించుకొని ఛోరికి పాల్పడ్డారని వారు తెలిపారు. ప్రస్తుతం రైతులు వరినాట్లు వేసుకునే సమయంలో దుండగులు కేబుల్ వైర్లు దొంగలించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు పేర్కొన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

**- ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే జైలుకు పంపుతాం**
**- టూటౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి**



**ఆదోనిటౌన్, జూలై27, ప్రభాతవార్త;** రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే జైలుకు పంపుతామని ఆదోని టూటౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు రౌడీషీటర్లను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎక్కడైనా గొడవలు, దౌర్జన్యాలు చేసినా, ప్రజలను భయబ్రాంతులకు గురి చేసినా, అల్లర్లు సృష్టించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీషీటర్లు మంచి నడవడికను కలిగి ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు పోలీసులు రౌడీషీటర్ల నడవడికపై నిఘా ఉంచుతామన్నారు. అల్లర్లు, గొడవలకు వెళ్లకుండా ప్రశాంతమైన జీవనం గడపాలని సూచించారు.